# రోడ్డు ప్రమాద రహిత రాష్ట్రమే ధ్యేయం

- త్వరలో మహిళలకు ఉచిత ప్రయాణం
- ఆర్‌టిసి ఆస్తుల ధారాదత్తంపై విచారణకు కమిటీ
- రవాణాశాఖ మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

రోడ్డు ప్రమాదాల రహిత రాష్ట్రంగా ఎపిని తీర్చిదిద్దుతామని రవాణా, క్రీడలు, యువజన సర్వీసులశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు. అందుకు తగ్గట్టుగా రాష్ట్రంలో రహదారుల స్థితిగతులను మెరుగుపరచడంతోపాటు ఆర్‌టిసి డ్రైవర్లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలను పెద్ద యెత్తున నిర్వహిస్తామన్నారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్‌లో ఆదివారం ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా దర్శిలో రూ.18.51 కోట్ల అంచనా వ్యయంతో డ్రైవింగ్, శిక్షణ, రీసెర్చ్ సంస్థను ఏర్పాటుచేసే ఫైలుపై తొలి సంతకం చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రూ.కోట్లు విలువ గల ఆర్‌టిసి ఆస్తులను బిఒటి పద్ధతిలో కారుచౌకగా ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారని, వీటిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఒక కమిటీని వేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాన్ని తాను 11 ఏళ్ల వయసులోనే స్వయంగా అనుభవించానని అన్నారు. రోడ్డు ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలందరికీ ఎపిఎస్‌ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని త్వరలో కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే యువతలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ అదనపు కార్యదర్శి నరసింహారెడ్డి, ఎపిఎస్‌ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కెఎస్ బ్రహ్మానందరెడ్డి, జివి రవివర్మ, చంద్రశేఖర్, ఎపిఎస్‌ఆర్‌టిసి ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై శ్రీనివాస్, క్రీడాశాఖ ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసరు ఎస్ వెంకట రమణ, ఎన్‌సిసి అసిస్టెంటు డైరెక్టరు కెజియా పాల్గొన్నారు.

# 'రైతు భరోసా' పెంపు హామీ అమలు చేయండి

- అచ్చెన్నకు ఎపి రైతు సంఘం లేఖ

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

ఎన్నికల మేనిఫెస్టోలో రైతు భరోసా పథకాన్ని రూ.20 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. అధిక వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకివ్వాల్సిన నష్టపరిహారాలు, సున్నా వడ్డీ, పావలా వడ్డీ వెంటనే ఇవ్వాలని కమిటీ పేర్కొంది. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఎపి రైతు సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, వై కేశవరావు, కె ప్రభాకరరెడ్డి, మర్రాపు సూర్యనారాయణ లేఖ రాశారు. రైతు భరోసా కేంద్రాలు రైతుకు ఉపయుక్తంగా ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్తు మోటార్లు ఏర్పాటు చేసేందుకు జిఓ నెంబరు 22 ఇచ్చిందని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి అడ్డగిస్తున్నప్పటికీ శ్రీకాకుళం జిల్లాలో రైతులను బెదిరించి ఏర్పాటు చేశారని, వెంటనే ఆ జిఓను చేయాలని మంత్రికి రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతు పెట్టుబడి కూడా వచ్చేలా లేదని, డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సూచించిన సి2 ప్లస్ 50 ఫార్ములా ప్రకారం మద్దతు ధరలు చట్టం కోసం ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి పోరాడుతోందన్నారు. పొరుగున కేరళ ప్రభుత్వం 14 పంటలకు సి 2 ప్లస్50 అమలు పరుస్తుందన్నారు. తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక రాష్ట్రాలు కేంద్రం ధరపై అదనంగా బోనస్ ఇస్తున్నాయన్నారు. మన రాష్ట్రంలో ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ, అందువల్ల కేంద్రం ప్రకటించిన ధరలపై క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని, సుమారు రూ.1,600 కోట్లు ధాన్యం బకాయిలను వెంటనే ఇవ్వాలని కోరారు. ల్యాండ్ టైటిల్లింగ్ యాక్టు రద్దుకు అసెంబ్లీలో చట్టం చేయాలని, భూసర్వేలో న్యూ డిజిటలైజ్ చేసి పట్టాదారు పుస్తకాలు ఇవ్వడంలోనూ అనేక లోపాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ లోపాలు లేని కచ్చితమైన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని మంత్రి అచ్చెన్నకు విజ్ఞప్తి చేశారు.

పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయాలని, ఈలోపు నిర్వాసితుల పునరావాసం, నష్టపరిహారం కార్యక్రమం పూర్తి చేయాలని, రాయలసీమ, ఉత్తరాంధ్ర, వెనుకబడిన ప్రాంతాల ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని లేఖలో కోరారు. రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలురైతులు ఉన్నారని, గత ప్రభుత్వం కౌలు రైతుకు కార్డు ఇవ్వడానికి యజమాని సంతకం తప్పనిసరి అని జిఓ ఇచ్చిందని, ఫలితంగా అత్యధిక రైతులు కార్డులు పొందలేకపోయారని అన్నారు. బ్యాంకు రుణాలు, పంటల బీమా, నష్టపరిహారాలు ప్రభుత్వ సబ్సిడీలు, రైతు భరోసా పొందలేకపోతున్నారని లేఖలో ప్రస్తావించారు. ప్రభుత్వం కౌలు రైతులకు ఇబ్బంది లేకుండా ఆటంకంగా ఉన్న భూయజమాని సంతకమనే నిబంధనను తొలగించి కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

# ప్రజలకు మేలు చేశాం.. మళ్లీ మన ప్రభుత్వం వస్తుంది

- వైసిపి కౌన్సిలర్లతో మాజీ సిఎం వైఎస్ జగన్
- ప్రజా దర్బార్‌లో బిజీ బిజీ

ప్రజాశక్తి – పులివెందుల టౌన్

'ప్రజలకు మేలు చేశాం.. మన ప్రభుత్వం మళ్లీ వస్తుంది.. అధైర్య పడకండి.. ఆరు నెలలు ఆగండి.. పోరాటం చేద్దాం' అంటూ వైసిపి నాయకులు, మున్సిపల్ కౌన్సిర్లతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ జిల్లాలో మూడ్రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు ఆదివారం పట్టణ పరిధిలోని తన కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ఆరు నెలల వరకు ఆగండి ప్రభుత్వం ఏం చేస్తుందో వేచి చూద్దాం తర్వాత ప్రజా సమస్యలపై పోరాటాలు చేద్దామని చెప్పారు. తాను ఎప్పటికీ అందుబాటులో ఉంటానని అధైర్య పడకుండా ముందుకెళ్దామని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు తమపై జరుగుతున్న దాడుల గురించి వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలో పలు పనులు ఇంకా పెండింగ్ ఉన్నాయని, చేసిన వాటికి

వై.ఎస్.భారతితో మాట్లాడుతున్న మహిళా కౌన్సిలర్లు

కొంతవరకు బిల్లులు రావాల్సి ఉందని విన్నవించారు. దీనికి ఆయన స్పందిస్తూ గత ప్రభుత్వంలో నీరు చెట్టు కింద చేసిన

కౌన్సిలర్లు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జగన్

పనులకు సంబంధించి పెండింగ్ ఉన్న బిల్లులను న్యాయస్థానానికి వెళ్లి తెప్పించుకున్నామని, అదే బాటలోనే మనం పోరాడుదామని ముఖ్య కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఓటమికి కారణాలను, వైసిపి నాయకులు, కార్యకర్తలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆరా తీశారు. నియోజకవర్గాలలో అందుబాటులో ఉండి నాయకులలోను, కార్యకర్తలలోను ఉత్సాహాన్ని, ధైర్యాన్ని నింపాలన్నారు. కార్యక్రమంలో రాజంపేట శాసనసభ్యుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, జిల్లాలోని వైసిపి నాయకులు, నియోజకవర్గంలోని వివిధ మండలాల జడ్‌పిటిసి సభ్యులు, మండల అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**సార్ మాకు ఏమీ చేయలేదు : కౌన్సిలర్లు**

అధికారంలో ఉన్న ఐదేళ్లూ తమకు ఏమీ మేలు జరగలేని మున్సిపల్ కౌన్సిలర్లు మొరపెట్టుకున్నారు. 33 మందిలో ఆరుగురికి మాత్రమే మేలు జరిగిందని వాపోయారు. ఇందుకు జగన్ స్పందిస్తూ పులివెందుల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు మంజూరు చేశామని తెలిపారు. ఆ నిధులన్నీ ఏమయ్యాయని ముఖ్య నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తుంది.

**ప్రజాదర్బార్‌లో పోటెత్తిన జనం..**

జగన్‌ను కలిసేందుకు జిల్లాలోని నలుమూలల నుంచి జనం పోటేత్తారు. పులివెందుల పర్యటనలో భాగంగా ప్రజాదర్బార్ నిర్వహించారు. ఆప్యాయంగా ప్రజలను పలకరిస్తూ సమస్యలు తెలుసుకున్నారు. జగన్ కలిసేందుకు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచారు. ప్రజలు ఇచ్చిన వినతులను స్వీకరించారు. సమస్యలపై పోరాటం చేద్దామని ఎవరు నిరుత్సాహపడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని జగన్ సూచించారు. జగన్ సమావేశం అనంతరం వైఎస్ భారతిని మహిళా కౌన్సిలర్లు కలిసి తమ బాధను వ్యక్తం చేశారు. పట్టణంలో జరిగిన అభివృద్ధిలో కేవలం కొంతమందికి మాత్రమే లబ్ధి చేకూరిందని, కౌన్సిలర్లగా ఉండి పిల్లల్ని చదివించుకోలేని పరిస్థితిగా నెలకొందని వాపోయారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

# జిఒ 117ను రద్దు చేయాలి

- పాడేరులో యుటిఎఫ్ కార్యాలయం ప్రారంభోత్సవంలో కెఎస్ఎస్.ప్రసాద్

ప్రజాశక్తి – పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఉపాధ్యాయ పోస్టులు తగ్గించేందుకు తీసుకొచ్చిన జిఒ 117ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఆ జిఒ రద్దుకు టిడిపి ఇచ్చిన హామీని గుర్తు చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయాన్ని ప్రసాద్, ఆఫీసు గదిని రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.కిశోర్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... ఏజెన్సీలో శత శాతం ఉద్యోగాలను ఆదివాసీలకు కల్పించే జిఒ 3ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల తమ ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని అధికారపక్ష నేతలు చెబుతున్నారని, త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపాధ్యాయ సమస్యలపై చర్చలు జరుపుతామని చెప్పారని తెలిపారు. సమస్యల పరిష్కారం పట్ల చర్చల్లో ప్రభుత్వం స్పందించే తీరు సానుకూలమా, ప్రతికూలమా అన్నది గమనించాక భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం, సమస్యలను పరిష్కరించుకోవడం ఉపాధ్యాయుల పోరాటాల మీదనే ఆధారపడి ఉందన్నారు. ఆగస్టు 9వ తేదీ నాటికి 50 ఏళ్లను సంఘం పూర్తి చేసుకుంటున్న తరుణంలో యుటిఎఫ్ స్వర్ణోత్సవాల కార్యక్రమాన్ని కాకినాడలో 50 వేల మంది ఉపాధ్యాయులతో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.విల్సన్‌బాబు, వి.మహేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు టి.చిట్టిబాబు, సహ అధ్యక్షులు చీకటి నాగేశ్వరరావు, పి.దేముడు కె.రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పిజి వాయిదా వేయడం కేంద్రం అసమర్థత : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

నీట్ పిజి పరీక్షను 12 గంటల ముందు వాయిదా వేయడమనేది కేంద్ర ప్రభుత్వం అసమర్థత అని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ విమర్శించింది. కేంద్రం నిర్ణయాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె ప్రసన్నకుమార్, ఎ అశోక్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పేపర్ లీకేజ్‌లు, పరీక్షల వాయిదాల చుట్టూ విద్యా వ్యవస్థను కేంద్రం అపహాస్యం చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ సందర్భంలో వైద్యశాస్త్ర నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (ఎన్‌బిఇఎంఎస్) నీట్ పిజి పరీక్ష నిర్ణీత సమయానికి 12 గంటల ముందు వాయిదా వేయడంతో పరీక్ష నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యం అర్థమవుతుందని తెలిపారు. కేంద్ర మంత్రిత్వశాఖ, ఎన్‌బిఇఎంఎస్ చేస్తున్న విద్యార్థి వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కంటితుడుపు చర్యగా ఎన్‌టిఎ డైరెక్టరును తొలగించడం వల్ల విద్యార్థులకు జరిగిన నష్టాన్ని పూడ్చలేరని తెలిపారు. ఎన్‌టిఎ, ఎన్‌బిఇఎంఎస్‌లను తక్షణమే పూర్తిగా రద్దు చేయాలని కోరారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిఎస్ఐఆర్–యుజిసి నెట్, నీట్ పిజి పరీక్షలను వాయిదా వేయడం వల్ల నష్టపోయిన విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సరైన చర్యలు తీసుకోకుంటే విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాడతారని కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించారు.

HINDUJA HOUSING FINANCE

## హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015 మరియు బ్రాంచి ఆఫీసు: డోర్ నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంక్‌ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008. www.hindujahousingfinanace.com

**అనుబంధం-4-ఎ (రూల్ 8(6)కు నియమాలను చూడండి) ఇ-వేలం మరియు అమ్మకం కొరకు బహిరంగ ప్రటన (అనుబంధం-4ఎ)(రూల్ 8(6))**

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) దాని కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015 మరియు బ్రాంచి ఆఫీసు: హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- డోర్ నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంకు ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520008 నకు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (ఇందు తదుపరి"చట్టం" పిలువబడును) క్రింద తాకట్టుపెట్టబడినది స్థిరాస్తుల అమ్మకం. ఏదైతే హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారి బకాయి మొత్తాలు లను రాబట్టుట కొరకు "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే" ప్రాతిపదికన వాటిని అమ్మ అధికారాలతో దిగువ రుణ ఖాతాలు/సదరు నం.లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి, సెక్షన్ 13(4) క్రింద, దిగువ ఆస్తులను స్వాధీనంచేసుకున్నారు. అమ్మకం అనునది దిగువ సంతకందారుచేత వెబ్‌సైట్: https://bankauctions.in/ వద్ద ఇవ్వబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా చేపట్టబడును.

| రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ ఎల్ఎఎన్ నం. | డిమాండ్ నోటీసు తేదిఓ మొత్తాలు | స్వాధీనతా తేది | రిజర్వు ధర | ఆస్తిని పరిశీలించు తేది |
|---|---|---|---|---|
| 1. శ్రీ మజ్జి రామకృష్ణ, తండ్రి నారాయణ, 2. శ్రీ మజ్జి సూరీడు, తండ్రి రామకృష్ణ, ఇరువురి నివాసం: డోర్ నం. 1-20, మాజి వీధి, కెంగవ, గజపతి నగరం, విజయనగరం, ఆం.ప్ర.-535270. | 20-Nov-2023 Rs. 18,45,028/- | 02-April-2024 | Rs. 16,72,000/- | 19-July-2024 1100 hrs -1400 hrs ---------- ధరావత్తుకు చివరి తేది 25-July-2024 till 5 pm. |
| Loan Account No. AP/VKP/VSKP/A000000262. | బిడ్ పెంపుదల మొత్తాలు Rs. 10,000/- | 31.05.2024 నాటికి పూర్తి బకాయి రూ. 19,65,373/- | ధరావత్తు (ఇఎండి) Rs. 1,67,200/- | ఇ-వేలం తేది/ సమయం 26-July-2024 1100 hrs-1300 hrs. |

**స్థిరాస్తి/ సెక్యూర్డ్ అసెట్ వివరణ:** ఎస్ఆర్ఓ విజయనగరం వెస్ట్ పరిధిలో విజయనగరం జిల్లా, విజయనగరం మండలం, రాజులరేగ గ్రామపంచాయతి వద్దగల ఆర్.ఎస్.నం.49/3, 49/4పార్ట్, 49/5 పార్ట్ మరియు 49/11 పార్ట్ లో 463చ.గ.లకుగాను 23.10చ.గ.లు లేదా 19.38చ.అ.ల విడదీయలేని మరియు సూచించజాలని భాగంతోపాటు "సాయి నిలయం"గా పేరుగల భవనము యొక్క మొదటి అంతస్తులో 950చ.అ.ల విస్తీర్ణంతో ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-1 మొత్తం మరియు సరిహద్దులు: సైటు సరిహద్దులు: షెడ్యూలు-ఎ: తూర్పు: ఫ్లాట్ నం.51, దక్షిణం: లేఔట్ రోడ్; పడమర: ఫ్లాట్ నం.49, ఉత్తరం: ఆర్.ఎస్.నం.49 లో మిగతా సైటు. ఫ్లాట్‌కు సరిహద్దులు: తూర్పు: మొదటి అంతస్తు ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-2, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడి కారిడార్ మెట్లు.

**చెల్లింపు విధానం:** చెల్లింపులు అన్నిహామీ విజయవాడ వద్ద చెల్లుబడునట్లుగా "హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారాచేయవలెను. అకౌంట్ వివరాలు దిగువ విధంగా: ఎ) ఖాతా పేరు: హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నం.: హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌టిడిఎపివికెపివిఎన్‌కెపి(ఎ00000262, డి) ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0004989.

**ఆన్‌లైన్ ఇ-వేలం యొక్క నియమాలు & నిబంధనలు:** 1. ఆస్తి అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలాగే ప్రాతిపదికన" విక్రయించబడుతుంది. అట్టి అమ్మకం ఏలాంటి వ్యారంటీలు& ఇండెమినిటీస్‌లుకుండా నిర్వహించబడుతుంది. 2. ఆస్తి/అసెట్స్ వివరాలు (అనగా., విస్తీర్ణం& కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంత వరకు ఇ-వేలం అమ్మకం ప్రకటనలో సూచించబడినవి మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ ఏవేని లోపాలు, తప్పులుకు జవాబుదారు కారు. వాస్తవ విస్తీర్ణం& కొలతలు మారవచ్చును. 3. ఇ-వేలం అమ్మకం ప్రకటన అనునది సర్వజనులు వారి బిడ్స్‌ను దాఖలుచేయుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్‌చేత జారీచేయబడినది మరియు దానికి సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని బాధ్యత తీసుకోరు. ఆసక్తిగల బిడ్డరుదారులకు సలహా ఇవ్వడమేమనగా, బిడ్స్ దాఖలుచేయుటకు ముందుగానే ఆస్తికి సంబంధించిన టైటిల్ డీడ్స్ కాపీలు మరియు ఆస్తి పై విచారణలు/ ఏవేని డిలిగెన్స్‌ను స్వంతంగా విచారణ జరుపుకొని సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బిడ్స్ దాఖలుచేయవలెను. 4. వేలం/బిడ్డింగ్ కేవలం "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానం" ద్వారా వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, , ఎవరైతే ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా వేలం యొక్క అన్ని ఏర్పాట్లును నిర్వహిస్తున్నారో వారు వేలం నిర్వహించెదరు. 5. బిడ్డరుదారులు వారు ఉన్న చోటు నుండే బిడ్డింగ్ కొరకు ఇ-వేలంలో పాల్గొనవచ్చును. ఇంటర్నెట్ సదుపాయంను తమంతటతామాగానే బిడ్డరుదారు సమకూర్చుకోవలెను. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, స్వంత సిస్టమ్ క్రాష్, పవర్ ఫెయిలూర్ మొ॥వాటిపట్ల సెక్యూర్డ్ క్రెడిటర్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యులు కారు. 6. వివరాలు, సహకారం, విధానం మరియు ఇ-వేలం పై ఆన్‌లైన్ బిడ్డింగ్ కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు, సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్‌నం.68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గుర్గాం, హర్యానా-122003 (సంప్రదించాల్సిన నం. 7291981124, 25, 26), సపోర్టు ఇమెయిల్ – Support@bankeauctions.com, శ్రీ వినోద్ చౌహాన్ మొబైల్: 9813887931, ఇ-మెయిల్:delhi@c1india.com ను సంప్రదంచవచ్చును. 7. ఇ-వేలం అమ్మకంలో పాల్గొనుట కొరకు ఆసక్తిగల బిడ్డరుదారులు వారి పేర్లను తప్పనిసరిగా https://www.bankeauctions.com వద్ద నమోదుచేసుకోవలసిందిగా కోరబడుచున్నది అదే విదంగా ముందుగానే వారి యూజర్ ఐడి& పాస్‌వర్డ్‌ను పొందవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది. ఆసక్తిగల బిడ్డరుదారులు సర్వీస్ ప్రొవైడర్ నుండి స్వీకరించిన వెంటనే పాస్‌వర్డ్‌ను మార్చుకోవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది. 8. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు తిరిగి ఇవ్వబడు ధరావత్తు (ఇఎండి) రిజర్వు ధరలో 10%గా (పై పేర్కొన్నట్లుగా)ను ఆసక్తిగల బిడ్డరుదారులు 25 జులై. 2024న లేదా ముందుగా "హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్టు/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా చెల్లించవలెను. 9. ఆసక్తిగల బిడ్డరుదారులు బిడ్డు ఫారం (ప్రాఫర్మేటు https://www.bankeauctions.com పై లభిస్తుంది) డిమాండు డ్రాఫ్టుతోపాటు సీల్డు కవరులో అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ రీజినల్ ఆఫీసు, దోరు నం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానకు కాలనీ మెయిను రోడ్డు, ఎసబిఐ బ్యాంకు ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520008 వద్దకు 25.07.2024న సా॥05:00గం.లలోగా దాఖలుచేయవలెను. పై పేర్కొన్నట్లుగా "ఆస్తి కొరకు రుణ ఖాతా నం.లో ఇవేలం అమ్మకం లో పాల్గొనుట కొరకు బిడ్స్"గా పెద్ద అక్షరాలలో వ్రాసి దాఖలుచేయవలెను. 10. ధరావత్తుతో బిడ్సు దాఖలుచేయుటకు చివరి తేది ముగిసిన తరువాత, అధీక్రుత అధికారి అతనిచే స్వీకరించబడిన బిడ్సును పరిశీలించి మరియు అర్హతగల బిడుల వివరాలను ఆమోదిస్తారు (ఎవరైతే వారి బిడ్స్‌పై పైన రిజర్వు ధర& సూచించిన ధరావత్తుతో సెక్యూర్డ్ క్రెడిటర్‌కు) సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ అనుమతిస్తారు వారు మాత్రమే ఇ-వేలం అమ్మకపు ప్రకటనలో ఇవ్వబడిన తేది మరియు సమయంన ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్/వేలం ప్రక్రియల్లో పాల్గొనవలసి ఉంటుంది. 11. అర్హతగ బిడ్డరుదారులచే ఇంటర్‌సే బిడ్డింగ్ ద్వారా గరిష్ట ధర కోటేచేసిన అర్హత గల బిడ్డర్లు నుండి ఇంటర్ సె బిడ్డింగ్ ప్రక్రియ కొనుసాగునప్పుడు ప్రతి 10 నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది. అనగా., ఇ-వేలం సమయం ముగింపు చివరి క్షణాల్లో బిడ్‌వేయబడినదో ప్రతి సారి 10 నిమిషాలు పొడిగింపు ఉంటుంది. 12. ఒకసారి వేసిన తరువాత బిడ్‌ను మార్చుకోలేరు లేదా ఉపసంహరించుకోలేరు. అన్ని బిడ్స్ బిడ్డరుకు యూజర్ ఐడి ఇవ్వబడుతుంది. 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, గరిష్ట బిడ్డరుదారుగా వారిచే కోట్‌చేయబడిన బిడ్ తుది మొత్తాలను ఇ-మెయిల్ ద్వారా బిడ్డరుదారుకు మరియు అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ లిమిటెడ్, రీజినల్ ఆఫీసు నం.డోర్ నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానకే కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంకు ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520008 వారికి కూడా తెలియజేయబడుతుంది మరియు గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటన పొందుట కొరకు సర్వీస్ ప్రొవైడర్‌తో ఇ-వేలం అమ్మకం ప్రక్రియల్లో పాల్గొనవలెను. 14. గెలుపొందిన బిడ్డరు వెంటనే అదే రోజున బిడ్ మొత్తాలు (ధరావత్తుతో కలిపి) 25%ను డిపాజిట్‌చేయవలెను, మిగతా మొత్తాలను హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిడి/పే ఆర్డర